జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

గురువారం | 16 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 11




## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఇసుక, గ్రావెల్ తరలింపు ప్రక్రియపై డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మైనింగ్, రవాణా, ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖల అధికారులతో బుధ వారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక, గ్రావెల్ రవాణాకు మాత్రమే

మిగతా 2 లో...



# పట్టణాభివృద్ధికి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ తో ఊతం



- కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- కేంద్ర గృహ పట్టణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్
- అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించిన మంత్రి

**వరంగల్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కీలకంగా మారనుందని హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. బుధ వారం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) మినీ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్య అతిథిగా హాజరై అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాల్లో కనీస వసతులతో

మిగతా 2 లో...

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ: 15 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీలు, మోడల్ కళాశాలలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో మెరిట్ మార్కులు సాధించిన జిల్లాలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్ & కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చదువు ప్రస్థానం, సాధించిన విజయాల గురించి, భవిష్యత్ లక్ష్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సమగ్ర సౌకర్యాలు, ప్రోత్సాహక చర్యలు, తల్లిదండ్రులు, అధ్యాపకుల సమిష్టి కృషి వల్లే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగారని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించడం ఆనందదాయకమన్నారు. రాబోయే జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు

మిగతా 2 లో...

## ఇళ్లు ఖాళీ చేయకపోతే ఇబ్బందులు - ఎమ్మార్వో హెచ్చరిక

- చట్టపరమైన చర్యలకు సూచనలు – గ్రామస్తులకు పోలీసుల అవగాహన




2 లో...

# అన్నారం డౌన్ స్ట్రీమ్ క్వారీలో వసూళ్ల పర్వం

- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న క్వారీ యజమాన్యం
- టీజీఎండిసి అధికారుల సాక్షిగా వసూలు





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని అన్నారం గ్రామంలో నడుస్తున్న అన్నారం డౌన్ స్ట్రీమ్ క్వారీలో అడుగడుగునా వసూళ్ల పర్వం కొనసాగుతూనే ఉంది లోడింగ్ ఛార్జ్ పేరుతో 1200 నుండి 1500 వరకు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు అదే విధంగా కంటా మరియు మిషన్ చార్జీ పేరున 500 వరకు నిలువు దోపిడీ చేస్తున్నా టీజీఎండిసి అధికారులు ఉండి ఉన్నట్టుగానే వ్యవహరించడం సరి పార్టీగా మారింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్ట రాజ్యాంగ క్వారీ యజమాన్యం వ్యవహార శైలిని కనీసం సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయక పోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్వారీ యజమానులు మాత్రం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యజమాన్యం రూల్స్ ని పాటించే విధంగా అన్నారం డోన్ స్ట్రీమ్ వద్ద అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని గతంలో కూడా దీనిపై పలు వార్త కథనాలు వచ్చినప్పటికీ అధికారులు చూస్తూ ఉండడం సరి పాటిగ మారిందని ఇప్పటికైనా ఉన్నత అధికారులు వీటిపై విచారణ చేసి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉందని మండల వాసులు వాపోతున్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. కమర్షియల్, నాన్–కమర్షియల్ అవసరాల కోసం ఇసుక వినియోగంలో కూడా నిర్దిష్ట మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇసుక రీచ్ ల వద్ద పోలీసు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా నిరోధానికి రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అన్ని శాఖలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్ ల ద్వారానే ఇసుకను తరలించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీపీఓ వెంకట్ రెడ్డి, ఏడీ మైన్స్ విజయ్ కుమార్, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, నీటి పారుదల శాఖ అధికారి ప్రవీణ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ తో ఊతం

(మొదటి పేజీ తరువాయి...)

పాటు ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులు చేపట్టడానికి ఈ ఫండ్ ఉపయోగపడుతుందని అన్నారు. నగరాల రూపురేఖలను మార్చేలా భారీ ప్రాజెక్టులను పీపీపీ (పబ్లిక్–ప్రైవేట్ పార్ట్ నర్ షిప్) విధానంలో చేపట్టేందుకు నిధుల సమీకరణకు ఇది దోహదపడుతుందని తెలిపారు. మన నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులపై సమగ్ర నివేదికలు రూపొందించి కేంద్ర మంత్రిత్వ శాఖకు సమర్పించనున్నట్లు చెప్పారు. త్వరలోనే ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదల కానున్నాయని, వాటి ఆధారంగా ప్రాజెక్టుల అమలుపై స్పష్టత రానుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఓ అజిత్ రెడ్డి, బల్దియా ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈ భీమ్ రావు, ఈఈలు రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, మహేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం సక్సెస్ చేయాలి..

- ఉత్సవ సమితి అధ్యక్షుడు కుమార్
- ములుగులో భారీ బైక్ ర్యాలీ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో ఈనెల 18న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని హిందూ బంధువులు తరలిరావాలని ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం ములుగులో హనుమాన్ జెండాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 550బైక్ లతో డీఎల్ఆర్ గార్డెన్ నుండి మొదలుకొని 20వార్డుల్లో శోభాయాత్ర నిర్వహించగా అందులో 200లమంది హనుమాన్ మాలధారణ భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. 18న జరిగే హిందూ సమేళనంలో ములుగు ప్రాంతానికి చెందిన ప్రతిఒక్కరూ విధిగా పాల్గొని సక్సెస్ చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామీజీ, ప్రముఖ్ ఆధ్యాత్మిక వేత్త ఆలె శ్యాం జీలు హాజరు కానున్నారని అన్నారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించనుండగా అందుకు సంబంధించిన నవధాన్యాలతో మహిళా లోకం పెద్దఎత్తున్న హాజరు కానున్నారని పేర్కొన్నారు. సుమారు 10వేల మంది బంధువులను ఈ సమ్మేళనానికి తరలించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయం





(మొదటి పేజీ తరువాయి...)

సమగ్రంగా సన్నద్ధమై, అక్కడ కూడా ఉత్తమ ర్యాంకులు సాధించాలని సూచించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, యూపీఎస్సీ, గ్రూప్స్ వంటి ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, స్పష్టమైన లక్ష్యంతో కష్టపడితే విజయం సాధ్యమని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ విద్యార్థులు ప్రైవేట్ కు దీటుగా ప్రతిభ చాటడం గర్వకారణమన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేస్తారని, వారి ఆశలను నెరవేర్చే దిశగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు 990కి పైగా మార్కులు సాధించడం విశేషమని, ఇది గర్వించదగిన విషయం అని అన్నా రు. స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి విజయాన్ని సాధించగలడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 36 మంది మెరిట్ విద్యార్థులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. సంబంధిత కళాశాలల అధ్యాపకులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, జీసీడీవో సునీత, వివిధ కళాశాలల అధ్యాపకులు, మెరిట్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై పోలీసుల అవగాహన

- ఎస్సై ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థుల మానవహారం



**ఖానాపురం/ఏప్రిల్: 15(ప్రజా జ్యోతి)** రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం అరైవ్, అలైవ్ లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఖానాపూరం ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో స్థానిక హై స్కూల్ విద్యార్థులు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతూ తమ భద్రతతో పాటు, కుటుంబానికి భరోసా కల్పించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, కారులో ప్రయాణించేటప్పుడు ఖచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహిళా కాంగ్రెస్ నేత స్వప్న జన్మదినం

- శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ఎర్రబెల్లి స్వర్ణ



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** వరంగల్ సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళీ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారగోని స్వప్న, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా స్వర్ణ స్వప్నకు స్వీట్లు తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని, ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నారగోని స్వప్న మాట్లాడుతూ తనపై చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మహిళల సాధికారత కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి, మహిళా సంక్షేమానికి తన వంతు కృషి కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్ను రవి, నారగోని మురళి, గోరంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు ఖాళీ చేయకపోతే ఇబ్బందులు - ఎమ్మార్వో హెచ్చరిక

- చట్టపరమైన చర్యలకు సూచనలు – గ్రామస్తులకు పోలీసుల అవగాహన



**ఎల్కతుర్తి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నేషనల్ హైవే సమీపంలో ఉన్న సూరారం స్టేజ్ వద్ద హైవే విస్తరణ పనులకు సంబంధించిన సమస్యలు వెలుగులోకి వచ్చాయి. సూరారం గ్రామానికి చెందిన కొంతమంది నివాసితులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు కోల్పోయినందుకు పరిహారం అందుకున్నప్పటికీ, వ్యక్తిగత తగాదాల కారణంగా ఇళ్లు ఖాళీ చేయడంలో ఆలస్యం చేస్తున్నట్లు తెలిసింది. హైవే విస్తరణకు అవసరమైన భూమిని ప్రభుత్వం ఇప్పటికే స్వాధీనం చేసుకుని, నిబంధనల ప్రకారం పూర్తి పరిహారం చెల్లించినట్లు అధికారులు తెలిపారు. అయినప్పటికీ ఇంకా 6 ఇళ్లు తొలగించకుండా ఉండటంతో రహదారి పనులకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. బుధవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఎల్కతుర్తి పోలీసులు, సంబంధిత హైవే అధికారులు డి బి ఎల్ ఎన్ హెచ్–563) మరియు ఇంజినీర్లు సూరారం స్టేజ్ వద్దకు చేరుకుని స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి ఎమ్మార్వో మాట్లాడుతూ, "ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇప్పటికే పూర్తి పరిహారం చెల్లించాం. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కొంతమంది ఇళ్లను కూల్చివేశాం. మిగతా ఇండ్లను త్వరగా ఖాళీ చేసి హైవే పనులకు సహకరించాలి. లేకపోతే ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి" అని తెలిపారు. హైవే నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సంబంధిత ఇళ్లను వెంటనే తొలగించి స్థలాన్ని కాంట్రాక్టర్‌కు అప్పగించాలని అధికారులు సూచించారు. ఈ విషయంపై ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై ప్రవీణ్ కుమార్, వంగర ఎస్సై దివ్య, ఏఎస్సై శంకర్ గ్రామస్తులకు చట్టపరమైన సూచనలు అందిస్తూ శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధనకై పోరుబాట

- ఉద్యోగ సంఘాల జేఏసీ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15, (ప్రజా జ్యోతి):** ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు జిల్లా కలెక్టర్ చాహత్ బజ్ పాయ్ ని కలిసి ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు మాట్లాడుతూ ఈనెల 17న భోజన విరామ సమయంలో అన్ని మండల కేంద్రాలలో మరియు జిల్లా కలెక్టర్ ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు, అధికారులకు వినతి పత్రాలు అందజేయన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమనికి డి టీ ఎఫ్ రాష్ట అధ్యక్షులు లింగారెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాస్యనాయక్ ఇంచార్జిలుగా వ్యవహరిస్తారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు,కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా నిరసన తెలియజేస్తారని పేర్కొన్నారు .మే 5వ తేదీన జిల్లా కేంద్రాల్లో సామూహిక దీక్షలు చేపడతామని పేర్కొన్నారు. జూన్ రెండు లోపు పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు, డిఏలు, హెల్త్ కార్డుల జారీ, సిపిఎస్ రద్దు తో పాటు పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు ఆకవరపు శ్రీనివాస కుమార్, బైరి సోమయ్య, అన్వర్, పెండెం రాజు, కె.శ్రీనివాస్, సర్వర్ హుస్సేన్, పుల్లూరు వేణుగోపాల్, పనికేల రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, రాము నాయక్,కోమల్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సబీర్, సీతారాం, సరస్వతి, శ్యాంసుందర్, మల్లారెడ్డి, రవిప్రకాష్, విజయ్ కుమార్, రాజమౌళి, రజిత, నాగరాణి, అశోక్, ప్రణయ్, పృథ్వి, అఫ్జల్,కుమారస్వామి, వీరన్న,సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)** ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన ఉపాధి హామీ పనుల ప్రగతిపై డిఆర్డిఏ అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పన, పనుల పురోగతి, లక్ష్య సాధనపై సమగ్రంగా చర్చించారు.సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ, జిల్లాకు మూడు లక్షల అరవై ఐదు వేల పని దినాల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు సుమారు డెబ్బై వేల పని దినాలు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసే విధంగా పనులను వేగవంతం చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధి పనులను ఉదయం 5 గంటల నుంచి 11 గంటల మధ్య నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలీలకు సౌకర్యవంతమైన వాతావరణంలో పనులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ పనుల్లో అధిక సంఖ్యలో కూలీలను భాగస్వామ్యం చేసినందుకు ఎర్రబెల్లి గ్రామానికి చెందిన సీనియర్ మేట్‌ను కలెక్టర్ శాలువాతో సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, డిఆర్డిఏ ఏవో శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

# అల్టిట్యూడ్ పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్ పై చైతన్యం



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి )**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ పాఠశాలలో ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, రోడ్డు రవాణా భద్రతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై. అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై కీలక సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుంది" అని హెచ్చరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేయాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పాలని సూచించారు.అదేవిధంగా, పాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.ఇక ఇదే సందర్భంగా, సమీప గ్రామంలో కూడా పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు జరిమానాలు విధిస్తూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ చర్యలు ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడంలో కీలకంగా మారుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, సరిత, లావణ్య, ఆశ బేగం, రమేష్, సరిత, మమత, కావ్య, అనుష, కృష్ణ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

- జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న



**హనుమకొండ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి )**చదువు భవిష్యత్ కు మార్గదర్శియే కాక సమాజాన్ని మార్చే శక్తినిస్తుందని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అన్నారు. వరంగల్ హంటర్ రోడ్లోని తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో బుధవారం ఎం.ఏ తెలుగు కోర్సు మొదటి బ్యాచ్ చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కళల పట్ల అవగాహన పెంచుకోవాలని, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఎం.ఏ తెలుగు మొదటి సంవత్సరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ ఆలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుకేబేరర్ సిద్ధోజు సునంద, గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎన్ రాజు, డాక్టర్ సునీత, రవీందర్, సిబ్బంది అంజనేయులు, ఆశోక్, సులోచన, పరిశోధకులు సోనబోయిన సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ప్రత్యేక పూజలు





**హనుమకొండ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి )**హనుమకొండలోని చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఈరోజు మాస శివరాత్రి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో ప్రదోషకాలంలో స్వామివారిని దర్శించుకున్న ఆయన, అర్చనాది కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం ఆలయ నాట్య మండపంలో పదిమంది వేద పండితుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు. ఆలయ ప్రాశస్త్యాన్ని పండితులు వివరించారు. దేవాలయం ప్రాంగణంలో సుమారు 45 నిమిషాల పాటు సందర్శన చేసిన రామచంద్ర రావు, విష్ణు ఆలయం మరియు సూర్య ఆలయంలో విగ్రహాలు లేని విషయాన్ని గమనించారు.వాటి పునఃప్రతిష్ఠ కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేంద్ర పురావస్తు శాఖ ద్వారా రూ. 14.14 కోట్ల నిధులు విడుదల చేసిన నేపథ్యంలో, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ప్రణవ శర్మ, సందీప్ శర్మ, గంగు మణికంఠ అవధాని సహా మరికొంతమంది అర్చకులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర నాయకులు గుజ్జారి ప్రేమేందర్ రెడ్డి, వరంగల్ అధ్యక్షుడు గంటా రవికుమార్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే శ్రీధర్, అభినవ భాస్కర్, కార్పొరేటర్లు శ్రవణ్ తదితరులు మరియు భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.

# మొక్కజొన్న కొనుగోలు లో నిర్లక్ష్యం

- రైతులకు మద్దతుగా బీజేపీ నాయకుల రాస్తారోకో

**వర్ధన్నపేట ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు మద్దతుగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.మొక్కజొన్న కాంటాలు ఆలస్యంగా జరగడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని తరలించేందుకు సరైన రవాణా సదుపాయం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వెంటనే ట్రాన్స్పోర్ట్ సదుపాయం కల్పించి, కాంటాల ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో బీజేపీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, వడ్డే దేవేందర్, మహిళా నాయకురాలు సొల్లేటి హైమావతి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు.





సమాచారం అందుకున్న వర్ధన్నపేట ఎస్సై సాయి బాబు ఘటనాస్థలానికి చేరుకుని రైతులు, బీజేపీ నాయకులతో మాట్లాడారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, కాంటాలు పూర్తిచేయడంతో పాటు ధాన్యం రవాణా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఏనుగల్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం నిలిచిపోయింది

- - 11 రోజులు గడిచినా ఒక్క బస్తా తరలింపు లేదు.. రైతుల ధర్నా హెచ్చరిక



**పర్వతగిరి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలోని సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభమై 11 రోజులు గడిచినా ఇప్పటి వరకు ఒక్క బస్తా కూడా బయటకు తరలించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. కేంద్రం వద్ద భారీగా మొక్కజొన్న నిల్వలు పేరుకుపోయి ఉండగా, సరైన రవాణా మరియు గోదాముల సౌకర్యాల లేమి రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. గ్రామంలోని రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి రోజులుగా ఎదురు చూస్తున్నారు. అయితే లారీలు ఏర్పాటు చేయకపోవడం, సమీప గోదాములకు అలాట్మెంట్ ఇవ్వకపోవడం వల్ల కొనుగోలు ప్రక్రియ పూర్తిగా స్థంభించిపోయినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పంట తడిసిపోవచ్చనే భయంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "పంట పండించడానికి కష్టపడ్డాం... ఇప్పుడు అమ్ముకునే సమయంలో ఇలాంటి నిర్లక్ష్యం ఎందుకు?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈరోజు నుంచే లారీలు ఏర్పాటు చేసి మొక్కజొన్నను లోడ్ చేసి సమీప గోదాములకు తరలించాలని, ఉమ్మడి ఏనుగల్ గ్రామానికి గోదాముల అలాట్మెంట్ కల్పించాలని కోరుతున్నారు.అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే రేపు ఏనుగల్ రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు రైతులు హెచ్చరించారు.ఈ అంశంపై అధికారుల స్పందన ఏమిటన్నది చూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పండించిన వివిధ గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని దేవరుప్పుల మండల కేంద్రంలో, కొడకండ్ల మండల కేంద్ర పరిధిలో, కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామ పంచాయతీలో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాల్లో నాణ్యత, పురోగతి, సౌకర్యాల అమలు వంటి అంశాలను సవివరంగా తనిఖీ చేశారు. ప్రతి ఇల్లు వద్ద గదుల నిర్మాణం, ప్లాస్టరింగ్ పనులు, తలుపులు, కిటికీల అమరిక, విద్యుత్, తదితరాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విధంగా ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఇప్పటివరకు ఎన్ని విడతల్లో డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఎదురవుతున్న సమస్యలు, అవసరాల గురించి ఆరా తీశారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువలు నిరంతరం శుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, చెత్తతో కాలువలు మూసుకుపోకుండా జాగ్రత్త పడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ పరిశీలనలో గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబర్తిలో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ





**వర్ధన్నపేట ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి.** రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు బుధవారం ల్యాబర్తి గ్రామంలో జడ్పహెచఎస్, ఎమ్‌పీపీఎస్ పాఠశాలల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.అనంతరం ల్యాబర్తి జంక్షన్ వద్ద విద్యార్థులు భారీ మానవహారం ఏర్పాటు చేసి, గ్రామస్తులతో కలిసి రహదారి భద్రతా నియమాలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. "నియమాలు పాటిద్దాం – సురక్షితంగా గమ్యం చేరుదాం" అనే నినాదంతో కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా జడపహెచఎస్ ల్యాబర్తి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో సెల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండటం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని కేశవపురం గ్రామంలో బుధవారం పలు బాధిత కుటుంబలను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఇటీవల పలు అనారోగ్య కారణలతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అయిన చిలుముల సోమయ్య, తుల్లా కొమురయ్య, నల్లబోతుల ఐలమళ్ళు, మద్యల మల్లయ్య, ఒగ్గుల సురేష్ ల కుటుంబ సభ్యులను పరామర్శించి, మరియు అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నల్లబోతుల సరోజన ను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు చందు రామ్, సంకినేని ఎల్లస్వామిస్థానిక నాయకులు అయిన ములుగురి పున్నమయ్య, జలగం మల్లయ్య, అలుగోజు రమేష్, వంకుడోత్ బాలు, సాంబ రాజు,నవీన్, వెంకన్న, గాజుల రవీందర్, గోలి చంద్రా రెడ్డి, శ్రీను, వెంకన్న, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

- మండల సభల ప్రధాన లక్ష్యం
- కొడకండ్ల తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని కొడకండ్ల మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తోన్న వివిధ సేవలు, దస్త్రాల నిర్వహణ, హాజరు పట్టికలు, తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రికార్డు రూంను తనిఖీ చేసి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ సేవల అమలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. కార్యాలయంలో పరిశుభ్రత చర్యలు పాటించాలని, రికార్డుల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కొడకండ్ల మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈ నెల 16న జరిగే మండల సభల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, సమీక్షించారు. ఈ నేపథ్యంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. మండల స్థాయిలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వెంటనే పరిష్కరించేందుకు మండల సభలు ముఖ్య వేదికగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. సభను సమర్థవంతంగా నిర్వహించాలని, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మైక్ నిర్వహణ, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా సన్న బియ్యం, రేషన్, గృహ నిర్మాణాలు, తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని పేర్కొన్నారు. సభల నిర్వహణలో సమయపాలన పాటిస్తూ, అందిన ప్రతి అర్జీని నమోదు చేయాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ తనిఖీలో, సమావేశంలో గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఎంపిడిఓలు నాగశేషాద్రి సూరి, వెంకటేష్, తహసీల్దార్ లు అనిల్ బాబు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ముడతనపల్లి మోహన్

**ములుగు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ):** ములుగు మండలం జంగాలపల్లి గ్రామ పంచాయతీ పరిధి రాంనగర్ కాలనీకి చెందిన బట్టు కొమురయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.జంగాలపల్లి గ్రామ సర్పంచ్ ముడతనపల్లి మోహన్ మృతుడు కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# నెలాఖర్ లోగా పనులన్నీ పూర్తి చేయాలి





- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** సరస్వతి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న స్టోన్ క్లాడింగ్ పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు.బుధవారం కాళేశ్వరంలో ఆయన స్టోన్ క్లాడింగ్, పార్కింగ్ టైల్స్ మరియు మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని సమీక్షిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూనే వేగాన్ని పెంచాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల దృష్ట్యా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మ్యూజియం నిర్మాణ పనుల్లో ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను గడువు లోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఇరిగేషన్ ఈ ఈ తిరుపతిరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, తహసీల్దార్, సత్యనారాయణ స్వామి,ఎంపిడిఓ రవీంద్ర నాథ్,దేవస్థానం ఈఓ మహేష్, సర్పంచ్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిద్దాం... ప్రాణాలను కాపాడుకుందాం

- విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై నరేష్ యాదవ్



**రఘునాథపల్లి,ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని సెంట్ ఆల్ఫాన్సెస్ పాఠశాల ఆవరణంలో అలైవ్–అరైవ్ కార్యక్రమాన్ని ఎస్సై దుదిమెట్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడిపి నడపాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపోద్దని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు చిన్నారులు ఒకే డేట్ అఫ్ బర్త్

- -ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లో స్థానం






**నర్సంపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణం శాంతినగర్ లో నివాసం ఉంటున్న చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందిన మాజీ సైనికులు చింతకింది శివకృష్ణ – మౌనిక దంపతులకు ముగ్గురు సంతానం కాగా మొదటి సంతానం కూతురు అక్షర 2020 జూన్ 3న జన్మించింది.రెండవ సం తానం అర్జున్ 2022 జూన్ 3వ తేదీన జన్మించడం జరిగింది.అదేవిధంగా మూడవ సంతానం కుమారుడు ఆదిత్య కూడా 2024 జూన్ 3న జన్మించగా ముగ్గురు ఒకే నెల ఒకే తేదీన రెండేళ్ల వ్యవధిలో జన్మించడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లో చోటు సంపాదించుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నందు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న చింతకింది అక్షర వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్ మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి,పొన్నాల మనిషా ప్రకాష్,శ్రీరామోజు రోజా రాణి,ఇస్లావత్ రమా గోపి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్,4వ వార్డు అధ్యక్షులు మంచినీళ్ల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు కొర్ర రాహుల్,ఉపూల శాలూమ్,దేవోజు హేమంత్,భూక్యా గణేష్,చీకటి శివమణి పాల్గొన్నారు.

## యువతలో సానుకూల మార్పు తీసుకురావడంలో గ్రామస్థాయి నాయకత్వం కీలకం

- సర్పంచులు ముందుండి యువతను సరైన దిశలో నడిపించాలి
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచులకు, కౌన్సిలర్లకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నియంత్రణ మరియు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రాష్ట్రంలో యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.యువతలో సానుకూల మార్పు తీసుకురావడంలో గ్రామ స్థాయి నాయకత్వం కీలకమని పేర్కొంటూ, సర్పంచులు ముందుండి యువతను సరైన దిశలో నడిపించాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న వారి వివరాలను పోలీసులకు తెలియజేసి సమాజాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని కోరారు.అదేవిధంగా, నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామంలో వాటి ఏర్పాటు కోసం ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్ పివి టీకా రక్షణ కవచం



**వెంకటాపురం,ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** హెచ్ పివి టీకా బాలికలకు రక్షణ కవచమని వైద్యాధికారి శివాజీ అన్నారు.బుధవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెక్టార్ వన్ రంగరాజపురం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సిహెచ్సి వైద్యాధికారి శివాజీ పర్యవేక్షణలో చిరుతపల్లి వన్ పాఠశాలలో 13 మంది,వెంకటాపురం మండల కేంద్రంలో ఐదు మంది మొత్తం 18 మంది విద్యార్థులకు టీకాలు వేయడం జరిగింది.వైద్య బృందం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బాలికల తల్లిదండ్రులకు హెచ్ పివి టీకా ప్రాముఖ్యత దాని ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..టీకా గర్భాశయ క్యాన్సర్ ను దరి చేరనీయదని,రోగనిరోధక శక్తి పెరుగుతుందని,బాలికల భవిష్యత్తుకు రక్షణ కవచమని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు 14 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్ పివి టీకా తప్పనిసరిగా వేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికాల ఎంఎల్ హెచ్పి జ్యోతి,నర్సింగ్ ఆఫీసర్ వరలక్ష్మి , ఫార్మా ఆఫీసర్ మీనా రాణి,ఆశ్రమ పాఠశాల వార్డెన్ విపివి రమణారావు,హెచ్ ఇ ఓ కోటిరెడ్డి,సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం రోజా రాణి,ఆశాలు భారతమ్మ,సుశీల,వినోద,సిహెచ్సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిర్ర మల్లయ్య ను అభినందించిన ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి, ప్రజా జ్యోతి** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిర్ర మల్లయ్య స్వాతంత్ర్య సమర యోధుడు మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల మంగళవారం ఝాన్సీ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు.

## హిందూ సమ్మేళనానికి ఆహ్వాన పత్రికల పంపిణీ



**ఏటూరు నాగారం ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 18న విజయవంతం చేయాలనే లక్ష్యంతో ఏటూరునాగారం రామాలయం లో కార్యనిర్వాహకులు హిందూ బాంధవులకు ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమ్మేళనం ద్వారా సామాజిక ఐక్యత, ధార్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని హిందూ బాంధవులను కోరారు.రామాలయం పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేస్తూ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సమ్మేళనంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, అలువాల శ్రీను కత్తెర శ్రీనివాస్. లక్ష్మీనారాయణ.దుర్గారావు.స్థానిక ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణమే కుటుంబానికి భరోసా

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ఏటూరు నాగారం ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** సురక్షిత ప్రయాణం ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తుందని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్ – అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో, జాగ్రత్తగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు.రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం కలగవచ్చని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, ఎస్ ఐ మహేష్.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టిబిఏఎస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

- ములుగు జిల్లా కన్వీనర్ పునేం మునేశ్వరరావు

**వెంకటాపురం,ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి ):**ఏప్రిల్ 18న జరిగే తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బుధవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని టీబీఏఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పునేం మునేశ్వరరావు మాట్లాడుతూ..మండల కేంద్రంలో జరిగే టీబీఏఎస్ రెండవ ఆవిర్భావ సభకు నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉపాధి,ఉద్యోగ భద్రత కల్పించే జీవో నెంబర్ 3 స్థానంలో మరొక జీవోను ప్రభుత్వం తీసుకువచ్చి ఆదివాసి యువతకు ఉపాధి కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 3 రద్దు అవడం వల్ల ఆదివాసీలు ఉన్నతమైన చదువులు చదువుకొని కూలి పనులు చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని,ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక జీవోను తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక నోటిఫికేషన్ల ద్వారా నిరుద్యోగ ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.ఆదివాసిల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు అసైన్డ్ పట్టాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/59,1/70 చట్టాలను పటిష్టంగా అమలుపరచడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని,ఇప్పటికైనా ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో పోడియం రాజేష్,ఉండం రామచంద్ర ప్రసాద్,పునేం పవన్ కుమార్,గొడ్డె బాలాజీ,హారిక యేసు, ఇరుప సన్నీ బాబు,సోలం ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతే జీవన భద్రత..

- రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన అత్యంత అవసరం ఎస్సై భోగం ప్రవీణ్

**పర్వతగిరి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** ప్రస్తుత కాలంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పర్వతగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ భోగం ప్రవీణ్ అన్నారు. పర్వతగిరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన చైల్డ్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే రోడ్డు నియమాలను తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే విషయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా వాహనం నడపడం వంటి అంశాలను కూడా విద్యార్థులకు వివరించారు.



విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.విద్యార్థుల ద్వారా సమాజంలో మార్పు తేవడం సాధ్యమని అన్నారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించి, నిబంధనలు కచ్చితంగా పాటించాలని హితవు పలికారు.మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి మాట్లాడుతూ, పర్వతగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన రహదారుల కూడళ్లలో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి, ప్రజల్లో చైతన్యం కల్పించామని చెప్పారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై లేఖలు రాయించే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. మండల కేంద్రంలోని లయోలా పాఠశాలలో విద్యార్థులు రాసిన లేఖలు అందరినీ ఆకట్టుకున్నాయి. రోడ్డు భద్రతపై తమ ఆలోచనలు, సూచనలను విద్యార్థులు స్పష్టంగా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై, ఎంఈఓలు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రశంసించి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ చంపకవల్లి విశ్వజనీత్, విశ్వజనీత్ పాఠశాల కరస్పాండెంట్ ఎర్రబెల్లి హరికుమార్, ఎమ్మార్సీ సిబ్బంది గ్యారేజ్ జయరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటర్ లో "చింతలపల్లి విద్యార్థి ప్రతిభ"..!

- -రికార్డు మార్కులతో మెరిసిన సంగెం బిడ్డ..శ్రీ సద్గున్ ప్రతిభ అమోఘం



**సంగెం,ఏప్రిల్15(ప్రజాజ్యోతి ):**మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన పోశాల శ్రీసద్గున్,శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్(MPC) ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి అందరినీ అబ్బురపరిచారు.చింతలపల్లి గ్రామానికి చెందిన పోశాల మధు–ఉష దంపతుల కుమారుడైన శ్రీసద్గున్ చిన్నతనం నుండే చదువులో చురుగ్గా ఉంటూ,నేడు ఇంటర్ ఫలితాల్లో ఈ స్థాయి మార్కులు సాధించడం పట్ల గ్రామస్తు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థి అయి ఉండి,కఠిన శ్రమతో 982 మార్కులు సాధించడం గొప్ప విషయమని స్థానిక నాయకులు,విద్యావేత్తలు కొనియాడారు.ఈ సందర్భంగా శ్రీసద్గున్ మాట్లాడుతూ..తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సా హం,కళాశాల అధ్యాపకుల మార్గదర్శకత్వమే కారణమని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థి ప్రతిభను గుర్తించి పలువురు ఫోన్ ద్వారా ప్రత్యక్షంగా అభినందనలు తెలిపారు.

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించి వడదెబ్బ బారి నుండి తమను తాము కాపాడుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్ విజ్ఞప్తి చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. భానుడి భగభగలకు ప్రజలు అల్లాడిపోతున్నారని, ఈ క్రమంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా గొడుగు వాడాలనీ తలపై నేరుగా ఎండ పడకుండా టోపీ లేదా రుమాలు కట్టుకోవాలనీ తెల్లని లేదా లేత రంగులో ఉండే పలుచని కాటన్ వస్త్రాలను ధరించడం ఉత్తమం.శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలనీ ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ నీరు లేదా ఓఆర్ఎస్ (ORS) ద్రావణాన్ని తరచుగా తీసుకోవాలి.ఒకవేళ ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే వారిని చల్లని ప్రదేశానికి తరలించాలని మురళి నాయక్ సూచించారు. చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరాన్ని పూర్తిగా తుడవాలని, బాధితులను ఫ్యాన్ కింద ఉంచి గాలి తగిలేలా చూడాలన్నారు. పరిస్థితి విషమిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఆయన కోరారు. ప్రజలందరూ ఈ జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## సర్పంచ్ అకస్మాత్తు తనిఖీలు

- అంగన్‌వాడీలు, పాఠశాలలు, ఆసుపత్రి సందర్శన



**ఏటూరు నాగారం ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అకస్మాత్తుగా పలు ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేసి ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు.బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్, పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం నాణ్యత, కేంద్రాల నిర్వహణపై ఆరా తీశారు. రిజిస్టర్లను పరిశీలించి పిల్లల హాజరు వివరాలను తనిఖీ చేశారు.తదుపరి 6వ వార్డు అంబేద్కర్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. తరగతి గదుల పరిశుభ్రత, బోధన విధానంపై ఉపాధ్యాయులతో చర్చించారు.అలాగే రామాలయం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి వార్డులను సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పారిశుద్ధ్య పరిస్థితులపై సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు సక్రమంగా పనిచేసినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అకస్మాత్తు తనిఖీలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, ఉమ్మగాని రమేష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్



**లింగాల గణపురం, ఏప్రిల్,15 (ప్రజా జ్యోతి )**నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించాలని దళారుల చేతిలో మోసపోవద్దని రైతు పండించిన ఆఖరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ అభివృద్ధికి ఏజెంట్ల సహకారం కీలకం

- కొత్త డివిజనల్ మేనేజర్ జైకిషన్
- ఘన స్వాగతం పలికిన లియాఫి 1964 నాయకులు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) వరంగల్ డివిజన్‌కు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ డివిజనల్ మేనేజర్ జైకిషన్‌కు బుధవారం లియాఫీ (1964) వరంగల్ డివిజన్ తరఫున ఘన స్వాగతం పలికి సన్మానించారు.
ఈ సందర్భంగా లియాఫీ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ అభివృద్ధిలో ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని, పాలసీదారులకు నమ్మకమైన సేవలు అందిస్తూ సంస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఏజెంట్లు ఎప్పటికీ ముందుంటారని పేర్కొన్నారు. కొత్త డివిజన్ మేనేజర్ మార్గదర్శకత్వంలో ఏజెంట్లకు మరింత ప్రోత్సాహం, సౌకర్యాలు కల్పిస్తూ సంస్థ అభివృద్ధికి కలిసి పనిచేస్తామని తెలిపారు.
అనంతరం జైకిషన్ మాట్లాడుతూ ఏజెంట్ల సంక్షేమం, పనితీరు మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, వరంగల్ డివిజన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లియాఫీ 1964 వరంగల్ డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్, ఆల్ ఇండియా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వై.వి. కృష్ణారావు, డివిజన్ ట్రెజరర్ డి. ప్రభాకర్, ఉపాధ్యక్షుడు గుండు సదానందం, రెసిడెంట్ సెక్రటరీ రాజ శ్రీనివాస్ రావు, డివిజన్ నాయకులు సోమేశ్వరరాజు, వరంగల్-2 బ్రాంచ్ అధ్యక్షుడు ఆకుల కుమారస్వామి, హన్మకొండ బ్రాంచ్ సెక్రటరీ సాయి కుమార్, ట్రెజరర్ కిషన్, నర్సంపేట బ్రాంచ్ గౌరవ అధ్యక్షుడు జి. మోహన్ రెడ్డి, సెక్రటరీ ఏ. సోమయ్య, ట్రెజరర్ కె. బాల్య, సీనియర్ నాయకులు ఎం.డి. హుస్సేన్, వరంగల్-1 బ్రాంచ్ ట్రెజరర్ సాగర్, డి. సుధాకర్, కుక్కల వేణు ప్రసాద్, దురిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

- బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం బాధ్యుల డిమాండ్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):** మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లో భాగంగా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ స్థానాల్లో బిసి మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం వరంగల్ పర్యటనకు వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు కు వినతిపత్రం సమర్పించారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయమని అభినందించిన ఫోరం, బిసి మహిళలకు జనాభా నిష్పత్తి మేర న్యాయమైన వాటా కల్పించాలని కోరింది. నారీ శక్తి వందన్ బిల్లులో బిసి మహిళలకు రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. వినతిపై స్పందించిన ఎన్ రామచంద్ర రావు, బిసి మహిళల రిజర్వేషన్ అంశాన్ని పార్టీ సానుకూలంగా పరిగణిస్తుందని, భవిష్యత్తులో అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరశురాములు, అడ్వకేట్ సుదర్శన్, కర్నె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమంలో త్యాగాలు చేసిన వారికి న్యాయం దక్కేదెన్నడు

- ఇచ్చిన హామీల కోసం ఉద్యమకారుల ఆవేదన
- హామీలు వెంటనే అమలు చేయాలి
- ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి డిమాండ్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కరీమాబాద్‌లోని ఎస్కే గౌడ్ కళాభవనంలో జైలు జీవితం గడిపిన మరియు రిమాండ్ పొందిన ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మరుపల్ల రవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం ఇప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ప్రతి నెల రూ.25,000 పెన్షన్ అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఆ హామీల్లో ఒక్కటినీ అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి రాబోయే జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా అర్హులైన ప్రతి ఉద్యమకారునికి ప్రశంసా పత్రాలు అందజేసి గౌరవించాలని ఆయన కోరారు. అంతేకాకుండా హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25,000 పెన్షన్‌ను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనేక మంది కార్యకర్తలు కేసులు లేకపోయినా రాష్ట్ర సాధన కోసం పోరాడిన వారని, అలాంటి వారిని కూడా పోలీసు శాఖ ద్వారా గుర్తించి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చాలని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న కొంతమంది మరణించిన సందర్భాల్లో వారి కుటుంబ సభ్యులకు ఈ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి నేడు అనేక మంది ఉద్యమకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ దుర్భర జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు మేకల ఎల్లయ్య, కోడూరు నరేష్, మోక్ష అంకం దేవానంద్, బొద్దుల కుమారస్వామి, కెంచ ఆనంద్, తవటం కనకరాజు, ఊరుకొండ రమేష్, సోమ మధుకర్, మాటేటి రాజ్‌కుమార్, మునిపల్లి జమున, కొడిపాక రమాదేవి, పల్లకొండ యాక లక్ష్మి, చిదురాల సుజాత, కొండపాక లక్ష్మి, సోమ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన టెక్నాలజీతో క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

- ఇకపై క్యాన్సర్‌పై భయానికి చెక్
- సమర్థవంతమైన చికిత్స సాధ్యం
- మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నిపుణుల వెల్లడి




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** క్యాన్సర్ అనేది భయంకరమైన వ్యాధి కాదని, ఆధునిక వైద్య సాంకేతికతలతో సమర్థవంతంగా నియంత్రించి చికిత్స చేయవచ్చని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు స్పష్టం చేశారు. ఈ మేరకు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడారు. క్యాన్సర్ చికిత్సలో తాజా అభివృద్ధులు, ప్రెసిషన్ థెరపీలు మరియు సమగ్ర వైద్య విధానాలు అనే అంశంపై నిర్వహించిన ఈ సమావేశంలో నిపుణులు వివిధ అంశాలను వివరించారు. క్యాన్సర్‌పై సమాజంలో ఉన్న భయాన్ని తొలగించి అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేడియేషన్ ఆంకాలజిస్టు డా. కంద్ర ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక రేడియేషన్ పద్ధతులు అత్యంత ఖచ్చితత్వంతో కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటాయని చెప్పారు. దీనివల్ల ఆరోగ్యకర కణజాలానికి నష్టం తక్కువగా ఉండి, రోగులు తక్కువ దుష్ప్రభావాలతో వేగంగా కోలుకునే అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు. మెడికల్ ఆంకాలజిస్టు డా. ఏ. వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రస్తుతం క్యాన్సర్ చికిత్స వ్యక్తిగత వైద్య విధానాల దిశగా అభివృద్ధి చెందుతోందని, ప్రతి రోగి శరీర నిర్మాణం, వ్యాధి దశను బట్టి ప్రత్యేకంగా చికిత్సను రూపొందిస్తున్నామని తెలిపారు. దీంతో చికిత్స ఫలితాలు మరింత మెరుగుపడుతున్నాయని చెప్పారు. నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. జీవనశైలి మార్పులు, ఆలస్యంగా పరీక్షలు చేయించుకోవడం, అవగాహన లోపం వంటి కారణాలు ఇందుకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. అయితే ప్రారంభ దశలోనే గుర్తించి సరైన సమయంలో చికిత్స ప్రారంభిస్తే క్యాన్సర్‌ను విజయవంతంగా ఎదుర్కొనవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా మల్టీడిసిప్లినరీ విధానంలో ఆంకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు తదితర నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ప్రతి రోగికి సమగ్ర చికిత్స అందిస్తున్నారని తెలిపారు. వరంగల్ వంటి నగరాల్లో కూడా అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం తమ లక్ష్యమని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు వెల్లడించారు

# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా ఎగ్ కార్ట్స్ పంపిణీ



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంగా నెక్ కృషి చేస్తున్నదని జోన్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పేర్కొన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని 'ఓ' సిటీ ప్రాంతంలో ఎన్.ఇ.సి.సి (నెక్) వరంగల్ జోన్ ఆధ్వర్యంలో ఎగ్ కార్ట్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ ను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్ రావు హాజరై లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ అందజేశారు.
ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ ఎన్.ఇ.సి.సి జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయ్ ఆలోచనలో భాగంగా రూపుదిద్దుకున్న 'ఎగ్ కార్ట్స్ స్కీమ్' నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రారంభించబడిందన్నారు. అలాగే కోడిగుడ్ల వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందుతూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ఎన్.ఇ.సి.సి సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జనగామ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ పై వ్యాసరచన



**రఘునాథపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జనగామ డిపో ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలం ఖిలా షాపూర్ హై స్కూల్ లో రోడ్డు సేఫ్టీ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థుల నుండి ముగ్గురు విద్యార్థులను గుర్తించి వారికి డిపో మేనేజర్ గారు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ అందరి బాధ్యత అని మీయొక్క తల్లిదండ్రులు బైకులపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించడం మరిచిపోతే మీరు గుర్తు చేయాలని అలాగే క్షేమంగా వెళ్లి ప్రాణాలతో తిరిగి రావాలని మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మీరు పాఠశాలకు వచ్చేటప్పుడు రోడ్డు దాటే క్రమంలో ఇరువైపులా చూసుకొని దాటాలని ముఖ్యంగా క్రమశిక్షణ ఎంతో అవసరమని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ రవీందర్ గారు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ అధికారులు యాదమణి రావు, కుర్ర సురేందర్ గౌడ్, చామంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 15** గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు అత్యంత వైభవంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు.ఇందులో భాగంగా 2025 -2026 విద్యాసంవత్సరానికి గాను ప్రీ ప్రైమరీ యూకేజీ క్లాస్ విద్యార్థులు ప్రైమరీ ఫస్ట్ క్లాస్ లో అదేవిధంగా ప్రైమరీ 5వతరగతి విద్యార్థులు హై స్కూల్ 6వ తరగతి లోకి ప్రవేశిస్తున్న తరుణంలోవిద్యార్థులకు క్యుమిలేటివ్ రికార్డ్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి, ప్రీ ప్రైమరీ కి నూతన పాఠశాల గదులు ఏర్పరిచి అత్యాధునిక మౌళిక సదుపాయాలతో గోబ్యాక్ టు నేచర్ అనే నినాదంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలనే సదుద్దేశంతో నూతన గదుల ప్రారంభోత్సవ వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ పట్టుదల,వినయం,విధేయతతో చదువునభ్యసించాలని మా పాఠశాల చెల్పూర్ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరప్రదాయనిగా ఉంటూ ఎంతోమంది మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తుందని ప్రతి విద్యార్థి వారి జీవితంలో ఉన్నత ఆశయాలు,లక్ష్యాలు సాధించే విధంగా ఉత్తమ టీచర్లచే గుణాత్మక విద్యను అందిస్తున్నామని,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి శతతా సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయులకు, పోషక మహాశయులైన తల్లిదండ్రులకు, విద్యాభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా అన్ని తరగతుల విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించే లీడ్ ఇండియా కార్పొరేషన్ సంస్థ,ఐఐటీ టాపర్స్ అకాడమీ,విశ్వం ఎడ్యూటెక్ అబాకస్ వారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి,గ్యాదంగి రమాదేవి,సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్,జిజు భాయ్ ట్రైనర్, అబాకస్ ట్రైనర్, లీడ్ ఇండియా ప్రతినిధితో పాటు మిగతాఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సజావుగా నిర్వహించాలి

- **236 కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగి ధాన్యం సేకరణ**
- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి 2025-26 సీజన్ కు సంబంధించి 236 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 2025 - 26 వానాకాలం, యాసంగికి సంబంధించిన ధాన్యాన్ని సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సరిగా నిర్వహించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు రైతులు తమ పంటను సకాలంలో విక్రయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తేమ శాతం, తూకం, చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని, ధాన్యం సేకరణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, టార్పాలిన్ లు, గన్నీ సంచులు సరిపడా అందుబాటులో ఉంచాలని, ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించేలా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎం సీఎస్ హథీరాం, ఆర్డీవో శ్రీనివాస్ గౌడ్, డీఏఓ అంబికా సోనీ, డీసీఎస్ఓ పావని, అడిషనల్ డీఆర్డీఓ నూరుద్దీన్, డీసీఓ కోదండరాములు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండ వాహనదారు లు నియమ నిబంధనలు పాటించాలి

- **సీఐ జానకిరాంరెడ్డి**
- **ఎంఈఓ నరసయ్య**



**పాలకుర్తి ఏప్రిల్15 / ప్రజా జ్యోతి /** రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరగకుండ వాహన దారులు నియమ నిబంధనలు పాటించాల ని సీఐ జానకి రామ్ రెడ్డి, ఎంఈఓ నరసయ్య తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని ఎంఈఓ పోతుగంటి నరసయ్య అధ్యక్షతన నిర్వహించ డం జరిగింది.ఈ సంద ర్భంగా సీఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు , అన్నయ్యలకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నియమావ ళిని పాటించమని చెప్పాలని తెలిపారు. కార్లలో ప్రయాణించేట ప్పుడు సీట్ బెల్టు ధరించాలని, బైక్స్ నడిపేటప్పుడు హెల్మెట్స్ వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించాలని ప్రైవేట్ బస్సులలో డ్రైవర్లు విద్యార్థిని విద్యార్థులను సురక్షంగా తీసుకురా వాలని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు తమ తండ్రికి హెల్మెట్ కొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యా యులు, డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు.

## పరశురాంపల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయ పై శిక్షణ కార్యక్రమం

- **సేంద్రియ సాగు వైపు దృష్టి సారించాలని రైతులకు సూచన**



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 15** గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామ రైతు వేదికలో బుధవారం ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు )పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద నిర్వహించిన ఈ శిక్షణలో రైతులు, కృషి సఖులు,గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య , షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మణికుమార్, పరశురాంపల్లీ గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య పరశురాం పల్లి ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ,కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ లు కట్కూరి స్వప్న ,ఉడుత రజిత ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ కట్కూరి తిరుపతి రెడ్డి మాజీ ఉప సర్పంచ్ ఉడుత రవీందర్ , వ్యవసాయ విస్తరణ అధికారి ఏనుగుల అమూల్య పాల్గొని రైతులకు వివిధ అంశాలపై మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడం,పంటల నాణ్యత దెబ్బతినడం, రైతుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని వివరించారు.ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని పేర్కొంటూ, రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని సూచించారు.శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను సవివరంగా వివరించారు.ఈ పద్ధతులు పంటలను పురుగుల నుండి రక్షించడంతో పాటు నేలలో సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదపడతాయని,దీని ద్వారా పంట దిగుబడులు మెరుగుపడతాయనితెలిపారు.తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు పొందే విధంగా ప్రకృతి వ్యవసాయం రైతులకు ఉపయుక్తమని స్పష్టం చేశారు కృషి సఖులకు ప్రత్యేక సూచనలు అందిస్తూ, గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో వారు ముఖ్య పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. రైతులు పరస్పరం అనుభవాలు పంచుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్ లో కరపత్రం, టోపీ, నోట్ ప్యాడ్, పెన్, గుర్తింపు కార్డు, క్యాలెండర్, జ్యూట్ బ్యాగ్ ఉన్నాయి. ఈ కిట్లు రైతులకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## రైల్వే ఆర్ఓబీ భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** పెంబర్తిలో నిర్మించనున్న ఆర్ఓబీ కింద భూ సేకరణ ప్రక్రియ, ఇసుక తరలింపు పై బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైల్వే, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ అండర్ బ్రిడ్జ్ (రోడ్ ఓవర్ బ్రిడ్జ్) నిర్మించేందుకు గాను క్షేత్రస్థాయిలో ఉన్న అవకాశాలను గుర్తించి, సమన్వయంతో తనిఖీలు చేపట్టి, నివేదికను సమర్పించాలని అదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో గోపీరామ్, రైల్వే అధికారులు శేషా చారి, సామ్రాట్ రాయ్, ఆర్ అండ్ బి ఈఈ సరితా రాణి, జి సెక్షన్ సూపరింటెండెంట్ చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుంది

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ఏటూరు నాగారం ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి**

చదువు ద్వారా మాత్రమే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆకుల వారి గణపురం ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహంలోని గదులను, వంట శాలను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో వసతి గృహ నిర్వహణ, అధికారుల తీరును, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు సక్రమంగా పని చేస్తూ విద్యార్థులకు తగిన వెలుతురు అందేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అలాగే డోర్లు, కిటికీలు బాగుండేలా చూసుకోవాలని , మూత్రశాలలు (టాయిలెట్లు) పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డైనింగ్ హాల్‌ను పరిశీలించిన ఆయన, భోజన శాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ, నాణ్యతపై ప్రశ్నలు అడిగి, సరైన విధంగా నిర్వహణ ఉండాలని తెలిపారు. వంట గదిలో తయారవుతున్న భోజనాన్ని పరిశీలించి, ఎలా వండుతున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను కూడా పరిశీలించి, వారి ఆరోగ్యం, వసతి పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల నిర్మాణ పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని గుర్తు చేశారు. పట్టుదలతో చదివితేనే సమాజంలో గౌరవప్రదమైన స్థానానికి చేరుకోవడమే కాకుండా, మరో పదిమందికి సహాయం చేయగలిగే సామర్థ్యం వస్తుందని తెలిపారు. పాఠశాల ఆవరణలో క్రీడా వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులు ఒకరికొకరు తోడుగా ఉంటూ, చక్కగా చదువుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి జనార్ధన్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పాన్సర్షిప్ లబ్ధిదారుల పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు




**ఏటూరు నాగారం ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రత్యేక కార్యాచరణ)లో భాగంగా ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రిలో స్పాన్సర్షిప్ లబ్ధిదారులైన పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి ఈ.పి. ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అని పేర్కొంటూ తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముందస్తు వైద్య పరీక్షల ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించవచ్చని తెలిపారు.అనంతరం డ్యూటీ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ వేసవికాలంలో వడదెబ్బ ప్రమాదం ఎక్కువగా ఉండటంతో పిల్లలు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదని, తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.భాగంగా వివిధ మండలాలకు చెందిన మొత్తం 42 మంది పిల్లలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది కృష్ణవేణి, హరికృష్ణ, సంజీవ, సుమన్, రాజు, ఆస్పత్రి వైద్యులు, ల్యాబ్ సిబ్బంది మురళి పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో సభ ఏర్పాట్ల పరిశీలన

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పరిశీలించారు. సీఎం బహిరంగ సభ నిర్వహణకు అనువుగా ఉన్న కాటారం మండలం నస్తూర్ పల్లిలో సభా వేదిక, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు మౌలిక సదుపాయాలను అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పులలో ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారోత్సవం



**తరిగొప్పుల ఏప్రిల్ ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండల ఆర్యవైశ్య మహాసభ, మండల మహిళా విభాగం మరియు గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, జిల్లా కోశాధికారి బెజగం బిక్షపతి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధంశెట్టి వరూధిని, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనుజ పాల్గొన్నారు.అలాగే రీజినల్ చైర్మన్ సరాబు ఆంజనేయులు, పడకండి రవీందర్, జోన్ చైర్మన్ మాశెట్టి వేణుగోపాల్, సభాధ్యక్షుడు జిడిగం భిక్షపతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా బెజుగం లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గోలి సతీష్, కోశాధికారిగా నాగబండి శివశంకర్ మరియు కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షుడి చేత ప్రమాణ స్వీకారం చేశారు.మహిళా విభాగంలో అధ్యక్షురాలిగా మాశెట్టి మాధవి, ప్రధాన కార్యదర్శిగా బెజుగం సంధ్యారాణి, కోశాధికారిగా జిడిగం వల్లరి ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ శాఖలో అధ్యక్షుడిగా మాశెట్టి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా జిడిగం శ్రీనివాస్, కోశాధికారిగా జిడిగం సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు రామిని సత్తయ్య, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కౌడ మల్లికార్జున్, జిడిగం కనుకయ్య, నాగబండి రామ రాజేశం, బెజగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మహిళలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతతో సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, సభ్యుల ఉన్నతికి నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలలో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

## జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ధన్వాడలోని రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నివాసంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మేడిగడ్డకు చేరుకుని ప్రాజెక్టును పరిశీలిస్తారని, అనంతరం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, తరువాత జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, రవాణా, హెలిప్యాడ్, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మహాదేవ పూర్ పిఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

- **సుపర్ వైజాగ్ నాగరాణి**



**మహాముత్తారం,ఏప్రిల్ 15. ప్రజాజ్యోతి** మండలంలోని కొర్లకుంట గ్రామంలో బుధవారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుపర్ వైజాగ్ నాగరాణి హాజరై గర్భిణీలకు శ్రీమంతం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.తల్లులకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బరువు ఎత్తు చూసి పిల్లల పోషణ స్థితిని తెలుసుకొని వారికి 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆట పాట్ల ద్వారా విద్య అందించబడుతుంది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ రాజకుమారి ఏ ఎన్ ఎం రజిత అంగన్వాడి టీచర్స్ భీమక్క ఆశా కార్యకర్త సరిత శైలజ మరియు తల్లులు పిల్లల పాల్గొన్నారు.

# అధికారుల కళ్లకు గంతలు కట్టి డాంబర్ ప్లాంట్..

- నర్రెంగా తండాలో భారీ దందా బహిర్గతం..!
- డాంబర్ ప్లాంట్ నిర్వాహకులకు నోటీసులు జారీ



**పర్వతగిరి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం ముంజలకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని నర్రెంగ తండా శివారులో ఏర్పాటు చేసిన డాంబర్ ప్లాంట్‌పై ఉన్న అనుమానాలు క్రమంగా నిజమవుతున్నాయి. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే ప్లాంట్ నిర్మాణం జరిగినట్లు వెలుగులోకి రావడంతో ఈ విషయం మండలంలో తీవ్ర చర్చకు దారి తీసింది.స్థానికుల ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలనకు దిగినట్లు సమాచారం. అయితే పరిశీలనకు వెళ్లిన సమయంలో ప్లాంట్ నిర్వాహకులు అందుబాటులో లేకపోవడం గమనార్హం. ఇది అనుమానాలను మరింత బలపరుస్తోంది. గ్రామపంచాయతీ కార్యదర్శి స్వర్ణ మాట్లాడుతూ, ప్లాంట్‌కు సంబంధించి తమ వద్ద ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.మండల పంచాయతీ రాజ్ అధికారి శేషాంజన్ స్వామి మాట్లాడుతూ, అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినట్లయితే సమగ్ర విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక ప్రజాసంఘాల ప్రతినిధులు మాత్రం మరింత ఆగ్రహంగా స్పందిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న డాంబర్ ప్లాంట్‌ను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఇలాంటి పరిశ్రమల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక మరోవైపు, ప్లాంట్ నిర్వాహకులకు కొందరు ప్రభావశీలులు మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారింది.

**››› కాలుష్య నియంత్రణ మండలి స్పందన**

జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత మాట్లాడుతూ, ఈ డాంబర్ ప్లాంట్ విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తమ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. గతంలో ఎవరికైనా అనుమతులు జారీ అయ్యాయా అనే అంశంపై పరిశీలన కొనసాగుతోందన్నారు.త్వరలోనేకాలుష్య నియంత్రణ శాఖ అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపనున్నట్లు చెప్పారు. నిర్వాహకులు సహకరించకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు లేకుండా డాంబర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మొత్తం మీద, పర్వతగిరి మండలంలో డాంబర్ ప్లాంట్ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అధికారుల విచారణలో ఇంకా ఏవేవి బయటపడతాయో అనేది ఆసక్తికరంగా మారింది.

## అనాథలైన చిన్నారులకు శ్రీలక్ష్మి మహిళల బాసట

- రూ. 3,500 ఆర్థిక సాయం అందజేత
- చదువుల గురించి కూడా ప్రస్తావిస్తూ ప్రభుత్వం మరియు దాతలు స్పందించాలని కోరారు.



చెన్నారావుపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రమ్య, సింధు అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ఘటన స్థానికులను కలచివేస్తోంది. గత కొన్ని ఏళ్ల క్రితం తల్లి సరిత మృతి చెందగా, ఇటీవల తండ్రి కుక్కల రాజు కూడా మరణించడంతో ఆ పిల్లలు దిక్కులేని వారయ్యారు. ఈ క్రమంలో మేము సైతం అంటూ శ్రీలక్ష్మి గ్రామైక్య సంఘం సభ్యులు ముందుకు వచ్చారు. బుధవారం బాధిత చిన్నారులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. సంఘం తరపున తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.3,500 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ప్రస్తుతం రమ్య ఇంటర్ పూర్తి చేయగా, సింధు ఫస్ట్ ఇయర్ పూర్తి చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో వారి చదువుల గురించి కూడా ప్రస్తావిస్తూ ప్రభుత్వం మరియు దాతలు స్పందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షురాలు సంగెం భాగ్యలక్ష్మి , కార్యదర్శి దొమ్మటి సృజన, కోశాధికారి పోలాటి రజిత, సహాయ కార్యదర్శి ఎస్కె నూర్జహాన్, సభ్యులు చింతకింద అరుణ, రాళ్లబండి విమల, ఈర్ల ఉపేంద్ర మరియు వివోఏ ఆరెల్లి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..!

- -హెచ్ఎం రమాదేవి
- -గవిచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ



**సంగెం,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ):**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని,ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారానే ప్రాణ రక్షణ సాధ్యమని గవిచర్ల గ్రామ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రమాదేవి పేర్కొన్నారు.బుధవారం పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు.

**››› హోరెత్తిన నినాదాలు-ప్లకార్డుల ప్రదర్శన:**

పాఠశాల ఆవరణ నుండి బస్టాండ్ వరకు సుమారు 40 మంది విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. "హెల్మెట్ ధరించండి-ప్రాణాలను రక్షించుకోండి",మద్యం సేవించి వాహనం నడపరాదు"వంటి నినాదాలతో గ్రామంలోని వీధులు హోరెత్తాయి.ప్లకార్డులు చేతబూని విద్యార్థులు వాహనదారులను చైతన్య పరిచారు.

**››› రహదారిపై మానవహారం-ప్రతిజ్ఞ:**

ర్యాలీలో భాగంగా విద్యార్థులు రహదారిపై మానవహారంగా ఏర్పడి ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ..ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ,సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను రక్షించేందుకు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని కోరారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మల్లూరు హేమాచల లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- ఏప్రిల్ 27 నుండి మే 5వరకు 9 రోజుల పాటు ఉత్సవాల జాతర నిర్వహణ
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**మంగపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ):**ఏప్రిల్ 27 సోమవారం నుండి మే 5 మంగళవారం వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు.బుధవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పరిసరాలను జిల్లా కలెక్టర్ దివాకర క్షేత్రస్థాయిలో పరిశీలించి,బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర,శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాల జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉంది.అన్ని శాఖల అధికారులు, సమన్వయంతో పనిచేసి భక్తులకు స్వామి వారి దర్శనం సులభతరం చేయాలి అన్నారు.ఎండల తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం క్యూలైన్లలో నిరంతరం మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఆలయ పరిసరాల్లో, స్నానపు ఘాట్ల వద్ద పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉత్సవాలు ముగిసే వరకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని, వాహనాల పార్కింగ్ విషయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు అందించే ప్రసాదం నాణ్యతగా ఉండాలని, అన్నదాన కార్యక్రమాల వద్ద తోపులాట జరగకుండా క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీకి సూచించారు.ఉత్సవాల సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని, ఆలయ వీధుల్లో విద్యుత్ దీపాల అలంకరణ మెరుగ్గా ఉండాలని అధికారులను ఆదేశించారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఫైర్ ఇంజన్లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈఓ వీర స్వామి,డిపిఓ వెంకయ్య, ఆర్ డబ్ల్యూఎస్ మాణిక్య రావు,పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్,డిఎంహెచ్ ఓ గోపాలరావు,డిఎస్పీ కిషోర్,అగ్నిమాపక సిబ్బంది, ఆలయ పూజారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## క్రీడలతోనే మానసికోల్లాసం

- ముగిసిన బర్ల దేవదాస్ స్మారక క్రికెట్ టోర్నీ
- విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్సై రాజేష్ రెడ్డి, కంది కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**క్రీడలు మనిషికి శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణచైతన్య రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని నంబర్ వన్ కాలనీలో గ్రామ పెద్ద దివంగత బర్ల దేవదాస్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బర్ల శ్రీకాంత్ ఆర్థిక సౌజన్యంతో, ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినమండల స్థాయి టి-10 క్రికెట్ క్రీడోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి.ముందుగా బర్ల దేవదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.పోటీల్లో ప్రతిభ చాటిన జట్లకు నగదు పురస్కారాలతో పాటు ట్రోఫీలను అందజేశారు ప్రథమ బహుమతి చెన్నారావుపేట లెవెన్ థండర్స్ జట్టు రూ.10,116 ట్రోఫీ గెలుచుకున్నారు.నంబర్ వన్ కాలనీ ఫ్రెండ్స్ యువజన సంఘం జట్టు రూ. 5,116 ట్రోఫీ గెలుచుకున్నారు.అద్భుత ప్రదర్శన చేసిన బర్ల కార్తీక్‌కు ట్రోఫీ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని వెలికితీసేందుకు ఇలాంటి టోర్నీలు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో స్నేహభావంతో మెలుగుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తండ్రి జ్ఞాపకార్థం క్రీడలను నిర్వహించిన బర్ల శ్రీకాంత్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో దాత బర్ల శ్రీకాంత్, బర్ల అరుణ, కొంకటి రవి, ఆకులపెల్లి నరేష్, నర్మెట్ట సాంబయ్య, వార్డు సభ్యులు ఈసంపల్లి ఐలయ్య, కొమ్ముల పూలబాబు, ఫ్రెండ్స్ యువజన సంఘం ప్రతినిధులు సింగిరెడ్డి అనిల్, జంగిలి రాజేష్, సాధు నర్సింగరావు, సాదు రాజు, ప్రదీప్, సాగర్, అజయ్, సుదర్శన్, ప్రవీణ్, కార్తీక్, సాత్విక్, ఈశ్వర్, ప్రజ్వల్, బబ్లు, బింటు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడి మోజులో భర్త హతం....





**పరకాల, ఏప్రిల్ 15,(ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలో సినీ కథను తలపించే విధంగా భార్య చేత భర్త హత్యకు గురైనట్టు వెలుగులోకి వచ్చిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సీఎస్ఐ కాలనీకి చెందిన మడికొండ సుమన్ (30), ట్రాక్టర్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నాడు. అతని భార్య లావణ్యకు నరేష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు.ఈ నేపథ్యంలో మార్చి 3న సుమన్‌ను నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లిన లావణ్య, తదుపరి రోజు అతని సెల్‌ఫోన్‌లో బ్రతికున్నట్లుగా స్టేటస్ పెట్టినట్లు తెలిసింది. అయితే



మార్చి 6న ఏమి తెలియనట్లుగా ఇంటికి చేరుకోవడంతో మృతుడి తండ్రి సాంబయ్యకు అనుమానం కలిగింది. దీంతో మార్చి 8న పరకాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా రెండు సార్లు హత్యకు ప్రయత్నాలు చేసి విఫలమైనట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. చివరగా ములుగు జిల్లా చలువాయి ప్రాంతంలో హత్య చేసినట్లు విశ్వాసనీయ సమాచారం.కేసును నమోదు చేసిన పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టగా, బుధవారం లావణ్య తన భర్తను హత్య చేసినట్లు ఒప్పుకున్నట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ హత్యలో ఆమె ప్రియుడు నరేష్, తమ్ముడు రాజు కూడా సహకరించినట్లు ఆరోపిస్తున్నారు.

ఈ ఘటన పరకాలలో ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారగా, మృతుడి బంధువులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసును మరింత లోతుగా విచారిస్తున్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థుల ప్రతిజ్ఞ

- **నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం**





**చెన్నారావుపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి జంక్షన్‌లో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థుల భాగస్వామ్యంతో నెక్కొండ సిఐ శ్రీనివాస్ చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ – నో హెల్మెట్, నో ఎంట్రీ అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ...మారుతున్న కాలానికి అనుగుణంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణ రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఎస్ఐ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పోలీసు సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించబోమని, ఇతరులను కూడా చైతన్యపరుస్తామని అందరూ కలిసి శపథం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పాపమ్మ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రషీద్,సిద్ధార్థ పాఠశాల వ్యవస్థాపకుడు కంది గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం మసీదు కమిటీ ప్రమాణ స్వీకారం



**పర్వతగిరి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో మసీదు కమిటీ సభ్యులు బుధవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మత పెద్దల సమక్షంలో కొత్త కమిటీ బాధ్యతలు స్వీకరించింది. కమిటీ అధ్యక్షుడిగా పఠాన్ సద్దాం ఖాన్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శిగా మొయిన్ పాషా, సంయుక్త కార్యదర్శులుగా యాకుబ్, అలీ నియమితులయ్యారు. కోశాధికారిగా మహమ్మద్ యాకుబ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక కమిటీ సభ్యులుగా కౌసర్, రహిమత్, యూసఫ్, హాసన్, సాబీర్ తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్త కమిటీ మసీదు అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు కృషి చేస్తామని హామీ ఇచ్చింది.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం



**మహాముత్తారం,ఏప్రిల్ 15. ప్రజాజ్యోతి** జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మహాముత్తారంలోని కేజిబివి పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి మానవ హారం ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతపై సందేశం ఇవ్వడం జరిగింది.విద్యార్థులతో రోడు భద్రత ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో జె. మహేష్ ఎస్ఐ–II కేజీబీవీ ప్రిన్సిపల్ వారి సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాట్రపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ వర్కల శ్రావణి



**సంగెం,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ):** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పెరుగుతున్న ఎండల దృష్ట్యా బాటసారుల,ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామ సర్పంచ్ వర్కల శ్రావణి బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..వేసవి తాపం దృష్ట్యా గ్రామస్తులు,ప్రయాణికులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.ప్రజల సౌకర్యార్థం ప్రధాన కూడలి వద్ద ఈ ఏర్పాటు చేశారు.ప్రతిరోజూ స్వచ్ఛమైన, చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల కనీస అవసరాలను తీర్చడమే తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## పోలీసు రవాణా శాఖల ఆధ్వర్యంలో విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం నెహ్రూ పార్క్ సమీపంలో పోలీస్ శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా స్కూలు విద్యార్థులతో మానవహారం నిర్మించి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణ రెడ్డి డిటిఓ శ్రీనివాస్ గౌడ్ ఎస్.ఐ చెన్నకేశవులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల యాజమాన్యాలతో అవగాహన సమావేశం





**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ):** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రవాణా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమాల సందర్భంగా బుధవారం వరంగల్ లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రత పై పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీబీసీడీఓ పుష్పలత, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.